# దక్షిణం వైపు వాట్టా

## శృంగార కథా మాలిక

### మూడవ వారం కథ

**బాసూ ప్రసాద్**

రాజ్యలక్ష్మమ్మకు కొడుకు రామం గురించి బెంగ పట్టుకుంది. అంతకంటె పక్కింటి పర్వ తమ్మ గురించి బెంగ పట్టుకుందంటే సబబుగా ఉంటుందేమో.

పర్వతమ్మ స్వతహాగా మంచిదే. ఉపకారి కూడాను. మొగుడు బట్టల వ్యాపారంలో తరచుగా టూర్లు వెళుతూంటాడు. కొడుకూ, కూతురూ ఆడపడుచుగారూళ్లో చదువుకుంటున్నారు. ఏదైనా బయట పని చేసి పెట్టాలంటే తను రామాన్ని పంపిస్తూంటుంది కూడా.

పర్వతమ్మకూడా అందుకు తగ్గట్టుగా కాఫీపొడి, పంచదార, అప్పుడప్పుడు బియ్యం ఏది అరువు కావాలన్నా ఇస్తుంది. మళ్లీ తిరిగి ఎప్పుడిచ్చినా ఏమీ అనదు. ఒక్కోప్పుడు తను చేబదుళ్లు కూడా తీసు కోవాల్సి వస్తుంది. మొగుడి నిర్వాకంవల్ల. ఈయన బస్సు డ్రైవరు, జీతం ఎంత వస్తుందో, తాగుడికి ఎంత పోతుందో, అది కూడా ఇంట్లో ఎప్పుడు ఇస్తాడో బ్రహ్మ దేవుడికి తెలీదు. రూటుమీద వెళితే ఒక్కోసారి రెండు, మూడు రోజులకిగానీ రాడు. సంసారం గడుపుకు రావడం ఎలా మరి? పక్కన పర్వతమ్మలాటి వాళ్లు లేకపోతే!

అదృష్టవశాత్తూ కొడుకు బుద్ధిమంతుడు. తండ్రి లక్షణాలు రాకుండా ఫస్టుగా చదువుకుంటూ ఇంట ర్లోకి వచ్చాడు. పెద్దయ్యాక వాడే మమ్మల్నిద్దర్నీ చూడాలి.

పర్వతమ్మ సరదా మనిషి. ఆవిడ మొగుడు ఊళ్లో ఉంటూండడు కాబట్టి తామిద్దరు కూర్చుని మధ్యాహ్నమనక, రాత్రనక కబుర్లు చెప్పకొంటూరు. మంచి కాలక్షేపం. వాళ్లాయనకు ప్రయాణాలు ఎక్కువ కాబట్టి బోరు కొట్టకుండా అదోరకం పుస్తకాలు, పత్రికలు కొంటూంటాడు. ఈవిడ అవన్నీ అక్షరం పొల్లుపోకుండా చదివేసి, పూస గుచ్చినట్లు తనకు చెప్తూ వుంటుంది. రకరకాల జోకులు గుర్తుంచుకొని సమయం చూసి పేలుస్తూ ఉంటుంది.

అంతవరకు బాగానే వుంది. కానీ ఆవిడకి ఇంగితం తక్కువ. తామిద్దరూ ఇలాంటి కబు ర్లతో ఉండగా రామం అటువైపు వచ్చినా, మాట్లాడడం ఆపదావిడ. తను సంభాషణ మరల్చ బోయినా పట్టించుకోదు. చివరికి, 'నడవరా నీతో పనుంది' అంటూ రామాన్ని తనే అక్కణ్నుంచి తీసుకుపోవాల్సిందే. లేకపోతే వాణ్ణి కూచోబెట్టి మిగతా కథ చెప్పేసేటంత తింగరి ఆవిడ.

కానీ తను భయపడినంతా జరిగినట్టుంది. రామం తన ఫ్రెండుకి ఆ మధ్య జోకు చెప్తూ చెప్తూ తను రాగానే ఆపేసాడు. తనకు వినబడి నంతవరకూ అది పర్వతమ్మ తనకు చెప్పిన జోకులా అనిపించింది కొంపదీసి ఆవిడ పుస్తకాలు వీడు చదవటంలేదు కదా! పని వుందంటూ ఆవిడ రోజూ పదిసార్లు వీడిని పిలిపించుకొంటూ వుంటుంది. ఆ పుస్తకాలు జాగ్రత్తగా దాచుకోదేమో! వీడవి చూసి ఉంటాడా?

ఇంకా కొస్త ఆలోచిస్తే... ఒకవేళ, కొంపదీసి, ఆవిడే వీడికా జోకు చెప్పేసిందా? అబ్బే. అంత తెలివి తక్కువగా చేస్తుందా? నా ఈడుది. సరేలే, నా కంటె రెండేళ్లు తక్కువేననుకో? వీడు కొడుకులాటి వాడు!

వాడ్ని కొడుకులాగే చూస్తోందా అని? ఒక్కో ప్పుడు హద్దూ పద్దూ లేకుండా మాట్లాడుతుంది–

"రాముడి పేరు పెట్టుకుంటే ఏం లాభమయ్యా? జీవితమంతా కష్టాలే. ఒక్కతే పెళ్ళాంకూడానూ హాయిగా కృష్ణుడి పేరు పెట్టుకో, పదహారువేల మంది పెళ్ళాలు, ఏం చేసుకోవాలో తెలీనంత మంది" అందోసారి తన ఎదురుగానే. వీడు అప్పుడు 'ఛీ, ఛీ' అన్నాడు గానీ ఇంకో పది హేను రోజులు పోయా కనుకొంటా!

'ఎన్టీ రామారావు పేరు పెట్టుకొని ఇలా డల్‌గా ఉంటే ఎలానయ్యా? రామారావుని చూడు. ముసిలితనంలో రెండో పెళ్లాన్ని కట్టుకుని ఎంత శృంగారం సాగిస్తున్నాడో" అన్నప్పుడు "ఏంటి ఆంటీ, మీరు మరీను" అంటూ వంకర్లు పోయాడు.

ఓరోజు రాత్రి అటకమీదనుంచి సామాన్లు దింపా లని రామాన్ని పిలిపించింది పర్వతమ్మ.

కాస్సేపయ్యాక మధ్య గదిలోకి వస్తే మాటలు వినబడుతున్నాయి.

"అసలు నేనే అటకెక్కుదునోయ్. ఒళ్ళు బరువై పోయింది. ఇదివరకు నేనింతలా ఉండేదాన్ని కాదు తెలుసా?"

"నిజంగానా ఆంటీ"రామం అడిగేడు. నిజం క్కాకపోయినా వీడేం చేస్తాడు?

"నమ్మకం కలగడం లేదా? నా పాత ఫొటో తెస్తాను చూడు. ...ఆ ఇదిగో చూసావా. బీచ్‌మీద పడుక్కుని తీయించుకున్న ఫొటో. ఒళ్ళంతా బాగా తెలుస్తోంది కదూ. నీళ్ళకి చీర తడిసిపో యిందే. ఫొటో దగ్గర పెట్టుకొని పోల్చి చూడు. ఎంత ఒళ్ళొచ్చిందో"

"అవును ఆంటీ, బాగా లావయ్యేరు"

"అలా జనరల్‌గా అనేస్తే ఎలా? ఒక్కొక్కటీ చూడు. చేతులు చూడు ఎలా ఉన్నాయో? అప్పటికీ, ఇప్పటికీ... పిక్కలు చూసావా?... నడుం దగ్గర వంపులు పెరిగాయి కదూ. ఈ వంపుల్లోకూడా అందం వుందనుకో. కానీ తమాషా చూసావా? ఇంత కండ చేరినా ఒళ్ళు గట్టిగానే ఉంది, రా పట్టుకు చూడు, నేనేం అనుకోనులే."

"వద్దులెండి, ఎవరైనా చూస్తే బాగుండదు"

"రావోయ్ మగడా, ఎవరూ..."

"రామం అని గట్టిగా అరిచింది తను– ఇల్లు దద్దరిల్లేలా. రామం పిల్లిలా ఇంట్లోకి వచ్చాడు. తనేమీ అడగలేదు. మాట్లాడకుండా భోంచేసి పడు కున్నాడు. తనకు నిద్రపట్టలేదు. ఆలోచనలతో–


వీడి వరస బాలేదని ఈయన్తో చెప్దామా అంటే



మొరటు మనిషి కోపం వస్తే గొడ్డుని బాదినట్టు బాదేస్తారు తప్ప సామరస్యంగా సాధించుకు రాలేరు. తనతో అయినా ఓ సరసం లేదు, శృంగారం లేదు. మనిషిని చూస్తేనే మోటుగా, బీడీ కంపు, సారా కంపూ కొడుతుంటారు. కోపం రానంత వరకూ సౌమ్యంగానే ఉంటారు. డ్యూటీ నుంచి రావడం, పడుకొని నిద్రపోవడం, తన దగ్గరికికూడా పెద్దగా రారు. రూటులో వెళ్ళినప్పుడు ఏవైనా వేషాలేస్తారేమో, ఒక్కోప్పుడు జేబుల్లో ఏవేవో దొరుకుతుంటాయి. వాళ్ళంతా చవకబారు మనుషులే అయి వుంటారు. డబ్బుకోసం వస్తారేమో! లేకపోతే ఈయన మాటలతో మెప్పించి, వలపించుకోవడం కూడాను. రాత!

అయినా పర్వతమ్మకు బుద్ధి ఉండాలి. ముందూ, వెనకా దిళ్ళలా ఇంతింత వేసుకొని తిరగ్గానే సరిపోయిందా? ఆ జబ్బలు, తొడలు అంత లావేమిటి బాబు! సరిగ్గా చూస్తే పొట్టకూడా ఎత్తుగా కనబడుతుంది. అయినా ఏ మగాణ్ణైనా పొట్ట పరీక్షగా చూడనిస్తుందా? ఆరంగుళాలపైనే చూపులు ఇరి






కించేసేట్లు లోనెక్ జాకెట్టు, అది కనబడదేమోనని అస్తమానూ పైట సర్దుకోడం. ముఖం మాత్రం బాగానే ఉంటుందిలే చిలిపి కళ్ళూ అదీనూ.

కుర్రాడు రామాన్ని అని ఏం ప్రయోజనం ఈయనే వెకిలి చూపులు చూస్తారు. ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సువల్ల పలకరించరుగానీ లేకపోతే ఆవిడతో పని కల్పించుకొని మాట్లాడుతూ ఎక్కడెక్కడో పట్టి పట్టి చూడకుండా వదిలి పెట్టేవారా?

సంసారంలో వ్రీలవల్ల తనకు కళ్ళజోడు వచ్చేసి వెంట్రుకలు తెల్లబడిపోయి, ముఖాన ముడతలు వచ్చి ముసలమ్మ రూపం వచ్చేసింది. తనలాగా దిక్కుమాలిన మొగుడు దొరికి ఉంటే తెలిసేది పర్వతమ్మ సొగసు ఏపాటిదో! పిల్లలిద్దర్నీ ఆడపడుచు నెత్తిన పడేసింది. చదువులు అక్కడ బావుంటాయన్చెప్పి. అదిలించడానికి మొగుడు ఊళ్లో ఉండేదే తక్కువ. టింగు రంగా మంటూ వెధవ పుస్తకాలు చదవడం, సిగ్గులేకుండా అవన్నీ తనకి అప్పచెప్పడం!

తనుకూడా కబుర్లు తగ్గించి దూరంగా పెట్టకపోతే లాభం లేదు. అప్పడే కుర్రాణ్ణి కట్టడి చేయవచ్చు.

మధ్యాహ్నం కబుర్లు మానేయడంతో నిద్రపోవడం అలవాటయింది. ఆరోజు మధ్యాహ్నం అనుకోకుండా మెలకువ వస్తే పక్కింట్లోంచి మాటలు వినబడుతున్నాయి.

"...లక్ష్మీ టాకీసులో సినిమా చూసావోయ్! పిటపిటలాడే గుంటలు ఇద్దర్ని పెళ్లాడేసాడు హీరో చివర్లో. నువ్వూ పెద్దయ్యాక అలాగే చెయ్యి. మంచంలో ఎడాపెడా వేసుకు పడుక్కొంటే చలి బాధే తెలియదు!"

"ఇద్దర్ని పెళ్లాడితే జైల్లో పెడతారండి"

"అబ్బో, అన్నీ తెలుసుకొనే వున్నావే! జైల్లో పెట్టరంటే ఇద్దర్నీ లాగించేద్దువన్నదూట! దేవాంత కుడివి! పోనీ ఓ పనిచెయ్యి. ఇద్దరి పెట్టునవాలాటి పెర్సనాలిటీ దాన్ని చేసుకో. వాటేసుకొని పడుక్కుంటే వెచ్చగానూ ఉంటుంది. జైలు భయమూ ఉండదు. ఎలా ఉంది అయిడియా?"

"ఆలోచించి చూడాల్సిన అయిడియానేనండి". కొడుకు గొంతులో అంత కొంటెతనం ఉందా?

"ఆలోచించి చూస్తే ఇవన్నీ తెలుస్తాయా? నీ వెర్రిగానీ శాంపుల్ చూసి తెలుసుకోవాలి."

"భలేవారే! ఇవన్నీ ఎవరు శాంపుల్ చూపిస్తారు?"

"అంటే, సలహా చెప్పిన పాపానికి నన్నే చూపమనా నీ భావం? ఏమో అనుకొన్నాను. తెలివైన వాడివే?"

అడుగులు కదిలిన చప్పుడు.

"ఆంటీ, భయం వేస్తోంది, ఆంటీ" రామం ఆవిడ కౌగిట్లో నలుగుతున్నాడులా ఉంది. తను అదిరిపడింది.


"నీ అమాయకత్వం చూస్తే ముద్దొస్తోందయ్యా అయినా ముద్దు పెట్టనులే బెదిరిపోతావు" అంటోంది పర్వతమ్మ.

"రామం, రామం, ఇలారా" అంటూ తను పిల్చేసింది.

ఆలోచించినకొద్దీ భయం వేస్తోంది. పర్వతమ్మ అభిప్రాయం తెలుస్తూనే ఉంది. తెగ తిని, ఒళ్లు బలిసి ఉంది. ఒంట్లోని వేడంతా వీడిద్వారా తీర్చుకుందామని చూస్తోంది. మొగుడిలా నీరసప్రాణి కాడు, కుర్రాడు, ఎన్నిసార్లకైనా సిద్ధమవుతాడు. చిన్న కుర్రాడు కాబట్టి చుట్టు ప్రక్కల వాళ్ళకి సందేహం రాదు. తిమ్మిరి తగ్గాక రామాన్ని కూరలో పురుగులా విదిలించిపారేస్తుంది. కుర్రాడి భవిష్యత్తు గురించి దానికేం పట్టింది?

చదువుకునే వయస్సులో ఈ యావ పడితే వీడు ఏం బాగుపడతాడు? అహోరాత్రాలూ అదే ధ్యాస పెట్టుకొని చదువు చెట్టెక్కిస్తాడు. వాళ్ల నాన్నలాగే బస్సు డ్రైవరో, లారీ క్లీనరో అవుతాడు. మాకు తిండిపెట్టడం మానె, వాడి పోషణకే దిక్కు లేకుండా అవుతాడు. ఒక్కగా నొక్క బిడ్డ. వాడిని ఎలాగైనా కాపాడుకోవాలి. పర్వతమ్మ వల్ల పొందే లాభం గురించి తనూ ఇన్నాళ్లూ వెనకాడింది. ఇక లాభం లేదు. పర్వతమ్మతో పోట్లాడి లాభం లేదు. గెలవలేం. ఆవిడ దగ్గర అందరూ అరువులు పెడతారు. ఇల్లు ఎలాగైనా మారాలి. ఈ లోపున రామాన్ని వాళ్లింటికి వెళ్ళద్దంటే సరి.

కానీ ఈయన్ని ఒప్పించేదేలా? ఆయన్ని దెప్పుతూనో, కష్టం, సుఖం చెప్పకుంటూనో పర్వతమ్మ మంచితనం గురించి అనేకసార్లు చెప్పింది తను. ఇప్పుడు మరోలా చెప్తే? ఇల్లు మారదామంటే ఎందుకంటాడు. అప్పటికే ఒకటి, రెండుసార్లు అని చూసింది. 'ఇంత చవగ్గా ఇల్లు ఎవడిస్తాడు? ఎందుకు మారడం?' అన్నారు. విషయం వివరంగా చెప్దామంటే 'కుర్రాణ్ణి చావబాది అదుపులో పెట్టుకుంటే సరి, ఇల్లు మారక్కర్లేదు' అంటారు



తప్పకుండా. 'కుర్రాడు ఎదురు తిరిగితే? చాటు మాటు వ్యవహారం చేస్తే?' అన్న ఆలోచనే రాదు మనిషికి. వ్యవహారం తెలివిగా చక్కబెట్టుకు రావాలి.

** *** **

నారాయణకు భార్య చెప్పినది విని ఆశ్చర్యమేసింది. 'పర్వతమ్మ తన గురించి అంత ఆరాలు తీయడం ఎందుకు? రాజ్యలక్ష్మి అప్పుడప్పుడు చెప్తూ ఉండేది– ఆవిడ అడపాదడపా సాయం చేస్తూంటుందని. అదంతా తనని మంచి చేసుకోడానికేమో? మొద్దుని గ్రహించుకోలేకపోయేను. ఏదీ, డ్యూటీ, ఇల్లు, నిద్ర, డ్యూటీ– ఎవరైనా మనకేసి చూస్తున్నారో లేదో పట్టించుకోవడం ఎక్కడ!

ఆవిడ తనలో ఏం చూసిందో? ఏ ఇదీ లేకుండా 'మీ ఆయన డ్యూటీనుంచి ఎప్పుడొస్తారు? ఏం తింటారు? అంత బలంగా ఉంటారే!' అని అలాటివన్నీ అడుగుతుందా? వాళ్లాయన పీలగా ఉంటాడు. తనలో మగతనం చూసి ఉంటుంది' చూడ్డానికి మోటుగా, మొరటుగా ఉంటేనేం? అయినా అటువంటి మగవాళ్లు నచ్చే ఆడాళ్లూ వుంటారుగా. ఈ కాలం హీరోలందర్నీ మొరటుగానే చూపిస్తున్నారుగా!

పర్వతమ్మ ఒళ్లు చూస్తే పట్టుకు నలిపేయాలనిపిస్తుంది ఎవడికైనా. నలిగిపోవాలని ఆవిడకీ ఉంటుందిగా. మరి ఆవిడకి తగ్గవాడు తనే. మనం చెయ్యేస్తే కెవ్వుమనాల్సిందే. ఒక్క పెగ్గు కొట్టి వెళ్లామంటే వారం రోజులదాకా తేరుకోలేదు.

రాజ్యలక్ష్మి చెప్పిం తర్వాత పర్వతమ్మ కనబడినప్పుడు నారాయణ పలకరింపుగా నవ్వేడు. ఇంతకుముందు ఎప్పుడూ అలా నవ్వని కారణంగా కాబోలు ముందు తెల్లబోయినా, తేరుకొని ఆవిడా నవ్వింది. ఆ తర్వాతనుంచీ నారాయణ బాత్‌రూంలో కాకుండా నూతి దగ్గర స్నానం చేసేవాడు– పర్వతమ్మ వాటాకెదురుగా కండలకు సబ్బు పట్టించి. తీరిగ్గా రుద్దుకుంటూ నీళ్లోసుకొనేవాడు. పర్వతమ్మకు అతని వరస చూస్తే నవ్వు వచ్చేది. ఆమె ముసి ముసి నవ్వులు చూసి నారాయణ వెర్రెక్కి పోయేవాడు.

ఒకరోజు ఎవరూ లేకుండా చూసి, "మీ ఇంట్లో కథల పుస్తకం ఉంటే ఇవ్వండి" అని అడిగేసాడు.

ఆవిడ ఆశ్చర్యపడి, ఇంట్లోంచి ఓ పుస్తకం పట్టుకొచ్చింది. ఆ మాగజైన్లో రెండు శృంగార కథలుండడంతో నారాయణకు రూఢి అయిపోయింది– ఆవిడ తనకోసమే అలాటి పుస్తకం వెతికి ఇచ్చిందనీ, ఆ విధంగా తన భావాన్ని విప్పి చెప్పిందనీ.

ఓరోజు రాజ్యలక్ష్మమ్మ నారాయణ చేతిలో ఓ పుస్తకం పెట్టి "మీరు అడిగారటుగా–పక్కింటావిడ ఇచ్చింది" అంటూ నారాయణ ఆశ్చర్యపడ్డాడు. 'నేనడగలేదే!' అనుకొంటూ, పుస్తకం తిరగేసి బోర్లేసి చూసాడు. చిన్న చీటీ కిందపడింది! ఇవాళ రాత్రి ఎనిమిది గంటలకు మా ఇంటికి రా. కరెంటు తీసేసి ఉంచుతాను' అని ఉంది.

'పర్వతమ్మ తెలివైనదే. రాజ్యలక్ష్మిద్వారా సందేశం పంపించింది– ఆవిడ పుస్తకాలు తెరిచికూడా చూడదని తెలుసుకాబోలు! ఇక ఇవాళ రాత్రి పండగే! రాజ్యలక్ష్మినీ, రామూన్నీ బయటకు పంపిస్తే సరి! గుడ్, మరేదో చెప్పి!' అనుకొన్నాడు నారాయణ.

రాత్రి ఎనిమిది గంటలకు నారాయణ పర్వతమ్మ ఇంటి దొడ్డి గుమ్మం తోసాడు. తీసే వుంది. ఇల్లంతా చీకటి. మల్లెపూల వాసన గుప్పమంది– 'రా, నేనిక్కడే ఉన్నాను' అని పర్వతమ్మ గొంతు వినబడింది. వెళ్లి ఎముకలు విరిగేలా గట్టిగా కౌగిలించుకున్నాడు కెవ్వున కేక వేయబోయింది. పర్వతమ్మ. 'మనదెబ్బ అలాటిది' అనుకొంటూ గట్టిగా ముద్దుకూడా పెడితే తడాఖా తెలిసొస్తుంది' అనుకొని, కౌగిలి వదలకుండానే పెదాలు గట్టిగా కొరుకుతూ ముద్దు పెట్టేడు నారాయణ.

పర్వతమ్మ గింజుకొంది. విదిలించుకోబోయింది. కౌగిలి కొద్దిగా సడలించి మళ్లీ పెదాలు అందుకోబోయేడు. 'ఛీ, ఛీ' అంటూ ఆమెతోసేసింది– "దున్నపోతా! బయటకు పోతావా? అందర్నీ పిలమన్నావా? అంది గట్టిగా.

నారాయణకు మతిపోయింది. దగ్గరకెళ్లి నోరు మూసేసి "బాబ్బాబు అరవక! రమ్మని చీటీ పంపేవు కదాని వచ్చా" అన్నాడు దీనంగా.

"చీటా? నీకా? సారా కంపు వెధవ్వి నిన్నెవత్తె వరిస్తుందిరా? చీటీ, పీటీ ఏమీ లేదు. మా ఆయన రానీ నిన్ను జైల్లో తోయిస్తాను..." అంటూ అరుస్తోంది పర్వతమ్మ.

నారాయణ పారిపోయి తన వాటాకొచ్చి పడ్డాడు. 'ఎక్కడో, ఏదో పొరపాటు జరిగిపోయింది. ఈ దెయ్యం నిజంగానే బజారు కెక్కేటట్టుంది. రాజ్యలక్ష్మి ఏది సహించినా ఇది సహించలేదు. రేపే ఇల్లు మార్చి దూరంగా వెళ్లి పోవాలి!– పర్వతమ్మ మొగుడు ఊళ్లో దిగకుండానే!' అనుకొన్నాడు నారాయణ.

రాజ్యలక్ష్మమ్మ సామాన్లు సర్దుతూ తృప్తిగా నిట్టూర్చింది! ఆరోజు పర్వతమ్మ 'రామం మా ఇంటికి రావటమే లేదు. ఈ పుస్తకం అడిగేడోసారి. అతనికివ్వండి' అంటూ ఇచ్చిన పుస్తకం తను పరీక్షగా చూడడం మంచిదయింది. ఆ చీటీ మొగుడికందేలా చూసింది, రామం భవిష్యత్తు కాపాడుకొంది'

ఇదీ రాజ్యలక్ష్మమ్మ కథ. మళ్లీ ఆర్నెల్లకు వచ్చేసరికి రేవతి కనబడింది.





## సరికొత్త కాఫ్ సిరప్

## తుల్సికాఫ్

తులసి మొక్కను మించిన వైద్యుడు లేడంటారు ఆయుర్వేదం డాక్టర్లు. మనకు మామూలుగా వచ్చే దగ్గు, జలుబు, జ్వరం తదితర రోజువారీ రోగాల నుంచి దీర్ఘ రోగాలను అదుపు చేయగల శక్తి, ఔషధ గుణాలు తులసిలో వున్నాయి.

దగ్గుకు మార్కెట్లో ఎన్నో కాఫ్ సిరప్‌లూ, మందులూ ఉన్నాయి. వాటిని ఉపయోగిస్తే మరిన్ని సైడ్ ఎఫెక్ట్‌లూ ఎదుర్కోవాల్సి వస్తోంది కూడా. మనం పెద్ద లెక్క చేయని సాధారణ దగ్గు ముదిరితే ఎంఫిసియా, నిమోనియా లాంటి విషజ్వరాలు రావటమే కాకుండా ఒక్కోసారి ప్రాణాంతకంగా కూడా మారుతుంది. గొంతులో గరగర, త్రోట్ ఇన్ఫెక్షన్ తదితర బాధలు కూడా దగ్గును వెన్నంటి మనల్ని ఇబ్బంది పెడుతుంటాయి.

ఇప్పుడు ఫార్మెయిడ్స్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ వారి సరికొత్త 'తుల్సికాఫ్' సిరప్ మార్కెట్‌లోకి వచ్చింది. ఇది వాడటం వల్ల మరే ఇతర సైడ్ ఎఫెక్ట్‌లూ లేవు. ఇది పూర్తిగా శ్రేష్ఠమైన వనమూలికలతో తయారైన మందు. వసకము, బంఫనం, యష్టి మధు మరియు తులసి తదితర ఔషధ మూలికలను 'తుల్సికాఫ్' తయారీకి ఉపయోగించారు. ఫలితాలు ఆశాజనకంగా వున్నాయని ఫార్మెయిడ్స్ తెలిపింది.